# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 27-07-2025 పేజీలు : 8


**వరంగల్, జులై 26 :**

ప్రభుత్వ దవాఖానాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. పట్టణ ప్రాంతాల్లోని మధ్య తరగతి, ఉన్నత వర్గాలకు చెందిన వారంతా అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యంకోసం వెళుతుంటారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోంది. వైద్యులు, సిబ్బంది సకాలంలో ఆస్పత్రులకు రావడంతోపాటు రోగులకు అందుబాటులో ఉండేలా సన్నాహాలు చేస్తోంది. వైద్య సేవల్లో మరింత పారదర్శకత తేవాలన్న లక్ష్యంతో ప్రభు త్వం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధార్ హాజరు చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాల్సిందిగా వైద్య శాఖ కార్యదర్శి క్రిస్టినా ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. వైద్య ఆరోగ్య, వైద్య పరిషత్ ఆస్పత్రుల మెడికల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించనున్నారు.

మిగతా 8లో...




# ప్రభుత్వ ఆస్పత్రుల్లో.. హాజరుకు ఆధారమే

- ఆగస్టు 1వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అమలు - పారదర్శకంగా వైద్య సేవలందించడమే లక్ష్యం - వైద్యులు, సిబ్బందికి ఈ నెల 31లోగా శిక్షణకు ఏర్పాట్లు



మంజూరైన రోడ్ల నిర్మాణాలను రద్దుచేసి గిరిజనులపై

## కక్ష తీర్చుకుంటున్న ఎమ్మెల్యే దొంతి

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి): నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. గత 20 నెలల పాలనలో ప్రస్తుత ఎమ్మెల్యే తెచ్చిన నిధుల కంటే రద్దు చేసిన నిధులే ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు.

మిగతా 4లో...

## సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగులు. విల్లు అందజేత



8 లో..


## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తులసి అర్చన



**సంగెం(గీసుగొండ),జూలై26(ప్రజాజ్యోతి):** శ్రావణమాసం మొదటి శనివారం శుభ సందర్భంగా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి వేద మంత్రములతో ప్రత్యేకమైన తులసి అర్చన చేయడం జరిగింది. ఈ యొక్క తులసి అర్చన కార్యక్రమంలో స్థానికులైనటువంటి జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొమ్మాల మాజీ ఉపసర్పంచ్ సాయిలి ప్రభాకర్,లక్ష్మీనరసింహ స్వామి భక్తుడు అమర్ సింగ్ నాయక్,ఆలయ ప్రధాన అర్చకుడు తాండూరి రామాచార్యులు,ఫణిందర్ విష్ణు,దశ్రు తండా మాజీ సర్పంచ్ కేలత్ స్వామి,భక్తులు మాడిశెట్టి శ్రీనివాస్,గాదం మల్లయ్య,భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య





**సంగెం,జూలై26(ప్రజాజ్యోతి):** మండలంలోని(కేజీబివి)కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం రోజున జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య "స్పూర్తి" కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పోషకాహారం(న్యూట్రిషన్)ఆహార నాణ్యత ఆరోగ్య పరిరక్షణ అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వంటగది (కిచెన్ రూమ్)పరిసరాల శుభ్రత,వంట ఏర్పాట్లు,సిబ్బంది విధినిర్వహణ విద్యార్థుల స్పందనలను సమగ్రంగా సమీక్షించారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండటాన్ని అభినందించిన అధికారి,విద్యాలయంలో అమలవుతున్న ఆరోగ్య భద్రతా చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోస్పెషల్ఆఫీసర్కె. నీలిమ,ఉపాధ్యాయినుల బృందం,తదితరులు పాల్గొన్నారు.

## మేడపల్లి పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం

**నల్లబెల్లి, జులై 26,( ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం మేడపల్లి జెడ్పిహెచ్ఎస్. పాఠశాలలో శనివారం స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఆరోగ్యం, పోషణ భవిష్యత్ దిశపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి పి హెచ్ సి. డాక్టర్ జ్యోతి, హెడ్ మాస్టరు ఏ. కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవిన్యూ అడిషనల్ కలెక్టర్.



**బయ్యారం,,జులై 26. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం మహబూబాబాద్ జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బందికి తగు సూచనలు అందించారు. గతంలో మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధించిన బాధితులకు నోటీసులు ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, కార్యాలయంలో సిబ్బంది త్వరితగతిన పనులు చేయాలని,సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ నాగరాజు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సందీప్, ఉపేందర్,జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సిఎం

**-తాటికొండ రాజయ్య**



**బయ్యారం,జులై 26. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఆమోదయోగ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అమలు కాని హామీలు అమలుపరిచేందుకు నానా అవస్థలు పడుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బానోతు హరిప్రియ నాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా వారి వెంట పడతామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి, సిఎం రేవంత్ రెడ్డి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అంగోత్ బిందు,ఐలయ్య,మురళికృష్ణ,సత్యనారాయణ,జరపుల శ్రీను,సునీల్, కోర్స నరేష్, వీరబాబు,కొండల్ శ్రీను, శోభన్,దావా శ్రీకాంత్,కంబాల లెనిన్,కీర్తి ఉదయ్,సతీష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో శ్రావణ శనివారం.సందడే. సందడి. మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రఘునాథపల్లి, జులై 26( ప్రజాజ్యోతి) :** సకల శుభాల శ్రావణ శనివారం మండలంలోని వివిధ ఆలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేయడంతో సందడి సందడి నెలకొంది. మండల కేంద్రమైన రఘునాథపల్లిలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక అర్చన పూజ కార్యక్రమాలు చేశారు ఆలయ అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా తోప్రత్యేక అర్చన చేయడం జరిగిందని భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి, దేవర రమేష్. మర్కాల మహేందర్ రెడ్డి,మరాటి శ్రీశైలం, ఇమ్మడిశెట్టి సంపత్ ,మల్కాపురం శ్రీకాంత్ గౌడ్ దంపతులు,కూరెళ్ల వేద కుమార్, బెల్దే శ్రీనివాస్, తదితరు పాల్గొన్నారు.

## వికలాంగుడికి.. విప్ రాంచంద్రునాయక్ చేయూత

**- దాత ఉపేందర్ రెడ్డి సహకారంతో రూ.1.40లక్షల ట్రై ఈ స్కూటీ అందజేత**

**- హర్షం వ్యక్తం చేసిన కుటుంబీకులు**

**- దాతలకు, ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపిన హఫీస్**



**మరిపెడ,జులై26(ప్రజాజ్యోతి):** విద్యుత్ ప్రమాదంలో కాళ్లు, ఒక చేయి శాశ్వతంగా పోగొట్టుకున్న వికలాంగుడికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్జాటోతు రాంచంద్రునాయక్ చేయూతనందించారు. సూర్యపేట జిల్లా నూతన్ కల్ మండలం బికుమళ్ల గ్రామానికి చెందిన రామసహాయం ఉపేందర్ రెడ్డి, ఆయన కుమారులు ప్రవాస భారతీయులు రామసహాయం ప్రవీణ్ కుమార్,రామసహాయం నవీన్ కుమార్,సోదరుడి కుమారులు రామసహాయం సతీష్ రెడ్డి, రామసహాయం హరీష్ రెడ్డిల సహకారంతో వికలాండు ఎండీ. హాఫీజ్ కు రూ. 1.50లక్షల విలువ చేసే ఎలక్ట్రిక్ ట్రై స్కూటీ శనివారం అందించారు. ఈ సందర్భంగా వికలాంగుడికి ఆపన్న హస్తం అందించిన దాతలకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అభినందనలు తెలిపారు. గతంలో వెల్డింగ్ షాపులో పని చేసే హాఫీస్ విద్యుత్ ప్రమాదంలో కాళ్లు చేయి పోగొట్టుకున్న విషయం తెలుసుకుని బాధపడ్డానని,తన ట్రాక్టర్ కు మరమ్మతుల కోసం హాఫీస్ వద్దకు వస్తూ ఉండే వారని ఉపేందర్ రెడ్డి తెలిపారు. హాఫీస్ కు ప్రమాదం జరిగిన సమయంలో అమెరికాలో ఉండగా వచ్చాకా తన, సోదరుడి కుమారుల సహకారంతో హాఫీస్కు స్కూటీ అందించినట్లు దాత ఉపేందర్ రెడ్డి తెలిపారు. వారి వెంట కప్పల కంట్లం,కాంగ్రెస్ నాయకులున్నారు.

# నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం



**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల వారు ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈనెల గ్రీన్ ఇండియా మిషన్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నవీన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని మన భవిష్యత్తును,మన ఆరోగ్యాన్ని కాపాడేవి మొక్కలేనని మొక్కలు లేనిదే జగతి లేదని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ అమర్నాథ్ మాట్లాడుతూ, పిల్లలకు శ్రీ చైతన్య స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం గ్రీన్ ఇండియా మిషన్ యొక్క గొప్పతనాన్ని తెలిపారు.ప్రకృతిని మనం కాపాడుకున్నప్పుడే మన భవిష్యత్తు బాగుంటుందని ప్రకృతిని నాశనం చేస్తే భవిష్యత్తు మనగడ కష్టమని,అందుకే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు విరివిగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డి జి ఎం చేతన్,ఏ జి ఎం పద్మాకర్, కో ఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి,డీన్ చిరంజీవి,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్, ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి,స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇంచార్జ్ అజయ్, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు

## -అవసరానికి మించి యూరియా వాడకం-నిల్వచేయడం చేయకూడదు

**-వ్యవసాయ అధికారి రాంజీ**

**బయ్యారంజులై 26. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోనీ రైతులు యూరియా వాడకంలో మెలుకువలు పాటించాలనీ,అనవసర యూరియా నిల్వలు చేసుకోకూడదు మండలంలోని అన్ని షాపులలో, పాక్స్ సెంటర్లలో సరిపడ యూరియా నిల్వలు ఉన్నాయనీ రైతులు గమనించగలనీ వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు.ఎవరైనా కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.రైతులు కూడా తమ అవసరానికి అనుగుణంగా యూరియా స్వయంగా ఆధార్ కార్డుతో బయోమెట్రిక్ పద్ధతిలో మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు.దీనిలో భాగంగా బయ్యారం మండలంలో శనివారం కొత్తపేటలోని దివ్య ఫర్టిలైజర్, సాయిబాబా ట్రేడర్స్, మదీనా షాప్స్,రామచంద్రపురంలోని సన ట్రేడర్,శ్రీ రామ ఫర్టిలైజర్స్,పాక్స్ బయ్యారం 6 షాపులను తనిఖీ చేశారు.ఎరువుల షాపుల యజమానులందరికి స్టాక్ బోర్డు,బిల్ బుక్స్, ఈపాస్ మిషన్,అన్ని సరిగా మైటైన్ చేసుకోవాలని రైతులందరికి యూరియా బయోమెట్రిక్ పద్ధతిలో మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించారు.



# విద్యార్థినీ విద్యార్థులు జీవన నైపుణ్యాలనుపెంపొందించుకొనిఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి**





**రాయపర్తి జులై 26 ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండల కేంద్రంలోనిసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయపర్తి నందు విద్యార్థులకు శనివారం స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి హాజరై గురుకుల విద్యార్థులు వివిధ రంగాలలో గొప్ప విజయాలు సాధిస్తున్నారు అని ముఖ్యంగా గురుకుల విద్యార్థుల్లో పరిశుభ్రత యొక్క ఆవశ్యకత పై వివరించడం జరిగింది. విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ నైపుణ్యాలనీ అభ్యసించాలనీ సూచించారు.విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సన్నూరు లో తాసిల్దార్ శ్రీనివాస్, కోత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎంపీడీవో కిషన్, తిరుమలయపెల్లి జడ్పీ ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ శ్రీనివాస్, రమ్య సుధా, రాజు, పాల్గొని విద్యార్థులకు వివిధ రంగాల పై అవగాహన కల్పించారు. విద్యార్థుల క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ లీలా, జ్యోతి, ఉపాధ్యయినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



**మరిపెడ,జులై26(ప్రజాజ్యోతి):**
ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మరిపెడ ఎంఈఓ అనితాదేవి చిల్లంచర్ల కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని సమయపాలన పాటించాలని సూచించారు శనివారం ప్రాథమిక స్థాయి చిల్లంచర్ల హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలో మరియు ఎల్లంపేట ఉపాధ్యాయులు సమావేశంలో ఎంఈఓకాంప్లెక్స్ హెచ్ఎం మంద జయ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నైపుణ్యాలు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులైనని అన్నారు పాఠశాలలో కిచెన్ షెడ్డు తరగతులలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.ప్రతిరోజు ఉపాధ్యాయులు డైరీ రాయాలని ఎండిఎంమెనూ పాటించాలని వర్షాకాలం విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు పాఠశాలకు 100% హాజరు అయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జయ ఆర్పీలు మంగు షేక్ మహమ్మద్,సి ఆర్ పి సత్య శ్రీనివాస్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి



**తొర్రూరు, జులై 26 ( ప్రజా జ్యోతి ):**
దేశ రక్షణ కోసం పాటుపడే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయరత్నమాల తెలిపారు.కార్గిల్ విజయ దివస్ ను పురస్కరించుకొని మేరా యువభారత్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అమర సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు శత్రుదేశంపై అసమాన పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. శత్రు సైనికులను మట్టుబెట్టి ఆపరేషన్ విజయ్ ను విజయవంతం చేశారన్నారు. ఎందరో సైనికుల త్యాగాల ఫలితంగా భారత్ సురక్షితంగా ఉందని, వారి త్యాగాలను ఏటాస్మరించుకోవాలన్నారు. యువత, విద్యార్థులు దేశభక్తుని పెంపొందించుకోవాలని, సైన్యంలో చేరి సేవలు అందించేందుకు ముందు వరసలో నిలవాలని కోరారు.

# రేపు సబ్ పోస్టాఫీస్ నందు ఆధార్ క్యాంపు ఏర్పాటు

**మహాముత్తారం,జూలై 26. ప్రజాజ్యోతి:**
మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ పోస్టాఫీస్ నందు సోమవారం ఆధార్ క్యాంపు ఏర్పాటుచేయడం జరుగుతుందని పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు.ఆధార్ లో మార్పులు చేర్పులు మరియు నూతన ఆధార్ కావాల్సిన వారు ఈసదవకాశాన్ని వినియోగించుకోవాలని పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ సూచించారు.

# స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

**- పెద్దాపూర్ లో మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో సూర్య పుట్టినరోజు వేడుకలు**

**- జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు సుకూర్**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్య పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు నియోజకవర్గం లోని పెద్దాపూర్ లో మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి సుకూర్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్,పరీక్ష ప్యాడ్స్ పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దాపూర్ గ్రామ కమిటి కార్యదర్శి సల్ల రవీందర్, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మూల స్రవంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం రవి,రాగుల సోమేష్, మాడుగుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతుల అభివృద్ధి

**-మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**

**-బిందు సేద్యంతో వ్యవసాయం రైతన్నలకు వరం**

**చెన్నారావుపేట జూలై26( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలోని రైతులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో సిగ్నెట్ కంపెనీ నుండి 13 లక్షల విలువైన బిందు సేద్యం (డ్రిప్ సిస్టం) పరికరాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని పన్నెండు మంది రైతులకు బిందు సేద్యం పరికరాలను అందించారు ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గత ప్రభుత్వంలో రైతులకు డ్రిప్ సిస్టం సబ్సిడీ అందక ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్ని వర్గాల రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ అందిస్తున్నామని అన్నారు బిందు సేద్యంతో వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని బిందుసేద్యం ద్వారా వ్యవసాయం చేయడం వలన 30-50 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చని మొక్కలకు అవసరమైన నీరు మరియు పోషకాలు నేరుగా వేర్ల వద్ద అందడం వలన కలుపు మొక్కల పెరుగుదల తగ్గి మొక్కలకు వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని నీటిని పొదుపుగా ఉపయోగించడం వలన రైతులకు తక్కువ శ్రమ మరియు సమయం డబ్బు ఆదా అవుతుందని పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు ఉద్యానవన అధికారి తరుణ్ మాట్లాడుతూ డ్రిప్ సిస్టం ద్వారా రైతులకు చాలా ఉపయోగాలు



ఉన్నాయని పంటల సంరక్షణలో రైతులు నీటిని పొదుపుగా వాడుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటను పండించి అధిక ఆదాయం పొందవచ్చని డ్రిప్ సిస్టం వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన రైతులకు మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,సీనియర్ నాయకులు ఎలుగోయా అశోక్,గోపతి కొమురయ్య,భూషణబోయిన ఐలయ్య,సిగ్నెట్ సంస్థ డిసిఓ చారీ,డీలర్ రాజు రైతులు రాజబోయిన కుమారస్వామి,తప్పేట సూరయ్య,మామిండ్ల రాజు,చేలాగోల రాజు,కడిదెల రాజకుమార్,మూగల కమలాకర్,గుగులోతు నర్సయ్య,గుగులోతు భద్రు,రెడ్డబోయిన చంద్రమౌళి,ముత్యాల మల్లయ్య,రాజబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటపాలెం చెరువు కట్టకు రంధ్రం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహసిల్దార్ ముప్పు కృష్ణ విజ్ఞప్తి.**

**నల్లబెల్లి,జులై 26,( ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామ శివారులోని వెంకటపాలెం చెరువు తూము పైన ఉన్న కట్ట భాగంలో చిన్న రంధ్రం కనిపించడం స్థానికులకు ఆందోళన కలిగించింది. కట్ట దెబ్బతినే అవకాశం ఉండటంతో అధికారులు వెంటనే స్పందించారు. గ్రామస్థుల సమాచారంతో మండల తహసిల్దార్ ముప్పుకృష్ణ ఘటన స్థలానికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. పరిస్థితి మరింత దిగజారకుండా ముందస్తు జాగ్రత్త చర్యల కోసం డీఈ.ఇరిగేషన్ అధికారికి సమాచారం అందజేసి తక్షణమే స్థలానికి చేరుకుని రంధ్రాన్ని పరిశీలించి తగు మరమ్మత్తులు చేపట్టాల్సిందిగా సూచించారు.ప్రస్తుతం రంధ్రం పరిమితమైనదే అయినా వర్షాకాలం నడుస్తుండటంతో చిన్న లోపం పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశమున్నందున



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చెరువులో నీటి మట్టం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నామని తెలిపారు.

# శిథిలావస్థలో అంబేద్కర్ భవన్

**పుచ్చిపోయిన కిటికీలు, దర్వాజలు**

**భవనం స్లాబ్ నుండి నీరు లీకేజీ**

**గార్ల, జూలై 26(ప్రజా జ్యోతి):**గార్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ శిధిలావస్థకు చేరుకుంది. గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను 2006 సంవత్సరంలో





దివంగత జడ్పీటీసీ గంటే పద్మ ఐలయ్య సిఫారసు మేరకు అప్పటి జడ్పీ చైర్మన్, అయినటు వంటి చందా లింగయ్య దొర నిధుల నుండి మంజూరు చేయడం జరిగినది. అట్టి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ గత పాలకుల నిర్లక్ష్యానికి గురై కూలిపోయే పరిస్థితి లో ఉన్నది. కిటికీలు పుచ్చిపోయి ఊడి పోయే పరిస్థితిలో ఉన్నాయి, స్లాబు నుండి వర్షం నీరు కారుతుంది గోడలు పాకురు వస్తున్నాయి. ఇట్టి పరిస్థితిని గమనించిన కొందరు అంబేద్కర్ వాదులు, చిన్న చిన్న పాటి మరమ్మత్తులు చేసి, అందరికీ అందుబాటులో ఉండేటట్లు చేసారు.ప్రస్తుతానికి ఈ కమ్యూనిటీ హాల్ నందు అన్ని కులాల వారు, మతాలవారు, అన్ని పార్టీల వారు పార్టీ సమావేశాలు,శుభకార్యాలు జరుపుకుంటున్నారు. పలుమార్లు అంబేద్కర్ సంఘ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కు ఈ యొక్క అంబేద్కర్ భవన్ గురించి వినతి పత్రం అందజేశారు ఆయన సానుకూలం గా స్పందించారు.స్థానిక ఎమ్మెల్యే కనకయ్య త్వరితగతిన స్పందించి అంబేద్కర్ భవన్ కు నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపించాలి అని అంబేద్కర్ వాదులు కోరుకుంటున్నారు.స్థానిక నాయకులు, ప్రజాపతినిధులు, స్థానిక శాసనసభ్యులు దీనిపై దృష్టి సారించి పెట్టి నిధులు మంజూరు చేయించాలి అని మరమ్మత్తులు చేపించినట్లయితే అన్ని కులాల,అన్ని మతాలు, మరియు అన్ని పార్టీల,వారు దీనిలో కార్యక్రమాలు జరుపుకొనవచ్చని అంబేద్కర్ వాదులు అభిప్రాయపడుతున్నారు. కావున ఈ కమ్యూనిటీ హాల్ ను తక్షణమే అభివృద్ధి చేయాలని గార్ల నుండి అన్ని వర్గాల ప్రజలు,నాయకులు, అంబేడరిస్టు కోరుకుంటున్నారు.

# మంజూరైన రోడ్ల నిర్మాణాలను రద్దుచేసి గిరిజనులపై కక్ష తీర్చుకుంటున్న ఎమ్మెల్యే దొంతి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



**నల్లబెల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. గత 20 నెలల పాలనలో ప్రస్తుత ఎమ్మెల్యే తెచ్చిన నిధుల కంటే రద్దు చేసిన నిధులే ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు.తన శాసనసభ్యత్వ కాలంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎస్టీ. ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 53 కోట్లతో 74 తండాలకు సంబంధించి 37 రోడ్ల నిర్మాణం మంజూరైనట్లు చెప్పారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే ఆ రోడ్లను రద్దు చేసి గిరిజనులపై కక్ష తీర్చుకుంటున్నారని ఆరోపించారు. అధికారులపై ఒత్తిడి తెస్తూ టెండర్లు పూర్తైన పనులను కూడా నిలిపివేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా తనకు అనుకూలమైన ఏజెన్సీ చేత పనులు చేపడుతున్నారని విమర్శించారు.నెక్కొండ, నల్లబెల్లి మండలాల్లో జీవో నెంబర్ 20042 ద్వారా మంజూరైన 13 రోడ్లు 17 కోట్ల 69 లక్షలతో మంజూరైన రోడ్లను రద్దు చేశారన్నారు.అనేక కోట్ల విలువైన రహదారి పనులను రద్దు చేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి. మాజీ ఎంపీపీలు కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్. ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్. ఫ్యాక్స్ చైర్మన్ చెట్టు పెల్లి మురళి. మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా. క్లస్టర్ బాధ్యులు. మాజీ సర్పంచులు. ఎంపీటీసీలు.ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన రాజభద్రయ్య

**హసన్‌పర్తి, జులై-26(ప్రజాజ్యోతి):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య ఎమ్మెల్యేకు పూలబొకే అందించి, శాలువాతో సత్కరించారు. రాష్ట్ర స్థాయి నామినేటెడ్



పదవిలో తనకు అవకాశం కల్పించాలంటూ ఎమ్మెల్యేను కోరినట్లు రాజభద్రయ్య తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన రాజభద్రయ్య వంటి నిబద్ధత కలిగిన నాయకులకు తప్పకుండా నామినేటెడ్ పదవి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, మహేష్, ఉసిల్ల నర్సింగరావు, బాబు, శివాజీ, దేవేందర్, కిరణ్ సాయి, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చెరువులో చేప పిల్లల బదులు సొసైటీలకు నగదు జమ చేయాలి

**- టి ఎం కే ఎం కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లేల బాలకృష్ణ**

**పాలకుర్తి జులై 26 / ప్రజా జ్యోతి /** తెలంగాణ రాష్ట్రం లోని మత్స్య కార్మిక సొసైటీ చెరువులలో చేప పిల్లల వేసే క్రమంలో నగదు రూపాయలు చెల్లిస్తే నాణ్యమైన చేప పిల్లలను తెప్పించుకొని మత్స్య కార్మిక సొసైటీ సభ్యులు అభివృద్ధి చెందుతారని టీఎంకేఎం కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్ లో నీరటి చంద్రయ్య, పిట్టల స్వరూప, చొప్పరి బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన మూడవ మహాసభను ప్రారంభ జెండాను అన్నబోయిన బిక్షపతి ప్రారంభించిన అనంతరం జాతీయస్థాయిలో మత్స్య కార్మికుల సమస్యలపై పోరాడిన జాతీయ నాయకులు కరుణామూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లెల్లెల బాలకృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఉచిత చేప రొయ్య పిల్లల విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయకపోవడం రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని, సుమారు 500 మంది మత్స్య సొసైటీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కి రిజిస్టర్ పోస్టుల ద్వారా నిరసన తెలియజేశారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఎలాంటి టెండర్లు లేకుండా చేప పిల్లల బదులు మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన మత్స్యకారులకు సొసైటీలో కొత్తగా సభ్యత్వం తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే విధంగా మత్స్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



జిల్లాలో 190 సొసైటీలు ఐదు రిజర్వాయర్లతో పుష్కలమైన మత్స్య సంపద ఉన్న జిల్లాలో చాప పిల్లల ఉత్పత్తి కేంద్రం లేకపోవడం బాధాకరమని అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలంగాణలో భూముల రేట్లు పెరగడంతో భూ కబ్జాదారులు చెరువులు కుంటలు కబ్జాలు చేస్తున్నారని మత్స్యకారులకని ఇబ్బందులు ఎదురవు తున్నాయని ప్రభుత్వం చెరువులు కుంటలు సాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఫెన్సింగ్ వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వడపల్లి రాజు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య మాజీ ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, సొసైటీ అధ్యక్షులు దాసరి మధు,పంగ సైదులు పిట్టల స్వరూప ఉదయ్ కవిత కాట కృష్ణ నాని రామస్వామి దండు కుమార్ కూరాకుల శ్రీనివాస్ దుసరి నాగరాజు కండ్లకొల్ల కిషన్ చింతల శ్రీనివాస్ అన్నపు రమేష్ బండి సంజీవులు నీరటి సోమయ్య బోళ్ల రాఘవులు, మత్స్య కార్మికులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కే జీ బీ వీ. జూనియర్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

**స్పెషల్ ఆఫీసర్ సునీత**

**నల్లబెల్లి,జులై 26,( ప్రజా జ్యోతి ) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కే జీ బీ వీ. జూనియర్ కాలేజీలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఫస్ట్ ఇయర్) %జుజుజ - పుంజౌ% గ్రూపులలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని. స్పెషల్ ఆఫీసర్ సునీత శనివారం తెలిపారు. విద్యార్థులు తక్షణమే వచ్చి చేరికలు పొందాలని కాలేజ్ సిబ్బంది సూచించారు. జూలై 28న నల్లబెల్లి కెజీబీవీ కాలేజ్ ప్రాంగణంలో అడ్మిషన్ కార్యక్రమం నిర్వహించనున్నామని. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ - 9494242018 ద్వారా సంప్రదించాలని తెలిపారు.



# కరెంట్ షాక్‌తో గేదె మృతి

**హసన్‌పర్తి, జులై-26(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో శనివారం కరెంట్ షాక్‌తో గేదె మృతి చెందినది. గ్రామానికి చెందిన కాశబోయిన అయిలయ్య తన గేదెలను మేత కోసం ఉదయం కోమటిపల్లి వైపు తీసుకెళ్లాడు. కోమటిపల్లి తండా సమీపంలో మేత మేస్తున్న



గేదె పక్కనే ఉన్న విద్యుత్ తీగకు తగలడంతో ఒక్కసారిగా షాక్ తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఈ ఘటనతో సుమారు రూ.లక్ష మేర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కాశబోయిన అయిలయ్య వేడుకుంటున్నాడు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి,జులై 26,(ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచి మోర్తాల రామారావు. వీరన్న.ల తండ్రి మోర్తాల రాజన్న. అలాగే బానోతు అశోక్. తండ్రి బానోతు రతన్ సింగ్.లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రోజువారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్,మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్. క్లస్టర్ ఇంచార్జి మామిళ్ళ మోహన్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు రాంబాబు మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం యాదవ్, లావుడియా తిరుపతి, వక్కల చంద్రమౌళి, గూబ రాజు, మాజీ ఎంపీటీసీ ఓదెల రవి, సామల దేవేందర్, మేడిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



**మహాముత్తారం,జూలై 26. ప్రజాజ్యోతి:** దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. భుభారతి సంబంధిత సమస్యల గురించి సమీక్షించారు. దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలో నూతనముగా నిర్మిస్తున్న కస్తూరిబా పాఠశాల భవనములను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ శ్రీనివాస్ రావు డిప్యూటీ తహశీల్దార్ సందీప్ అర్ ఐ భాస్కర్ పాల్గొన్నారు.

## దేశసరిహద్దులో సైనికుల సేవలు చిరస్మరణీయం



**తొర్రూరు, జులై 26 ( ప్రజా జ్యోతి):** దేశ సరిహద్దులో సైనికులు చేసిన సేవలు చిరస్మరణీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు సుర్నం రామనర్సయ్య అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ దే సందర్భంగా శనివారం ఆర్మీలో పని చేసిన జవాన్లు ముడుపు రాజేష్ రెడ్డి, కొండాపురం సైదులు,భాస్కర్ నాయక్ లను పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ నర్సయ్య మాట్లాడుతూ సైనికులు దేశ రక్షణ కోసం దేశ సరిహద్దుల్లో, కార్గిల్ యుద్ధంలో పశువులు బాసిన సైనికుల సేవలు మరువలేని వన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, జెడ్ సి చిదిరాల నవీన్ ,రీజియన్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్లు, క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి , క్లబ్ కోశాధికారి వజనపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
- ఆపద సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి
- మట్టేవాడ సీఐ ఎన్ కరుణాకర్ రావు



**వరంగల్ సిటీ, జూలై 26(ప్రజాజ్యోతి):** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన నగరంలోని నాలాలు, చెరువులు, పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మట్వాడ పోలీస్ స్టేషన్ సిఐ ఎన్ కరుణాకర్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు. మట్టేవాడ పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, నాలాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ అందుబాటులో వుంటారని తెలిపారు. విపత్కర, ఆపద సమయాల్లో ప్రజలు వెంటనే దయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా సిఐ ఎన్ కరుణాకర్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత



**వరంగల్ సిటీ, జూలై 26 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

# గంజాయి విక్రయదారుల అరెస్టు

- 1,30,000 విలువగల ఆరున్నర కిలోల గంజాయి స్వాధీనం
- వినియోగించిన యమహా ఎమ్ టి బైక్ స్వాధీనం
- ఎస్ఐ మహేందర్ కుమార్



**మహాముత్తారం,జూలై 26. ప్రజాజ్యోతి:** గంజాయిని విక్రయిస్తున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని స్తంభంపల్లి పిపి గ్రామానికి చెందిన లోక హరిప్రసాద్ (19) జనగాం అంజి కుమార్(18) ఒడిశాకు వెళ్లి అక్కడ మారుమూల ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి దానిని కరీంనగర్ మరియు హనుమకొండ ప్రాంతాల్లో గంజాయి సేవించే యువకులకు అధిక ధరలకు అమ్మేవారు.అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుందామనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి బయలుదేరి కరీంనగర్ కు వెళ్లే క్రమంలో మహాముత్తారం మండలం దోబ్బలపాడు తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలోని అలుగు వాగు బ్రిడ్జి వద్ద పక్కా సమాచారంతో శనివారం ఎస్ఐ మహేందర్ కుమార్ తన సిబ్బందితో పాటు వెళ్లి లోక హరిప్రసాద్ జనగాం అంజి కుమార్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,30,000 విలువగల ఆరున్నర కిలోల గంజాయిని స్వాధీనపరచుకున్నారు.రవాణా కోసం వారు వినియోగించిన యమహా ఎమ్ టి బైకును కూడా స్వాధీనపరచుకున్నారు. ఇరువురిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు. మండలంలో గంజాయి సేవించే వారిపై పూర్తి నిఘా ఉంచబడిందని అన్నారు.ఈ విధంగా ఎవరైనా గంజాయిని అక్రమ రవాణా చేసిన సేవించిన వారిని గుర్తించడం కొరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేయబడిందని వెల్లడించారు. మండలంలోని యువకులు గంజాయిని దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత దేశభక్తి, జాతీయ భావం కలిగి ఉండాలి

**వరంగల్ సిటీ, జూలై 26 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి కళాశాలలో శనివారం కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యుద్ధంలో అమరులైన జవానులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ విజయంలో కీలక పాత్ర పోషించిన జవాన్లకు వందనాలు తెలియజేస్తూ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భుజంధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1999లో మేలో జరిగిన లడక్ లోని కార్గిల్ సెక్టార్లో పాకిస్తాన్ ఆర్మీ ఉగ్రవాదుల వేషంలో మన దేశంలోకి చొరబడి మన సైనికులపై దాడి చేసి 537 మంది జవానులను పొట్టనపెట్టుకున్నారు. మరియు సుమారు 1500 జవానులు గాయాల పాలయ్యారు. అయినా కానీ మన వీర సైనికులు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి పాకిస్థాన్ సైనికులను తరిమి కొట్టి విజయం సాధించారు. కావున యువత దేశభక్తి మరియు సైన్యానికి ఎప్పుడు రుణపడి ఉండాలని సైనికుల సేవలను కొనియాడారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి కొడిమాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో జాతీయత, దేశభక్తి, సమాజం పట్ల ప్రేమ, మానవత్వం విలువలు తగ్గుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ తనతో పాటు దేశాన్ని, సమాజాన్ని ప్రేమించాలని ముందు దేశం తర్వాతే అన్ని అనే సిద్ధాంతంతో భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని ఈ కార్గిల్ పై విజయాన్ని విజయ దివస్ గా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అనంతరం విద్యార్థులచే దేశం పట్ల సమాజం పట్ల మరియు భారతదేశ అభివృద్ధికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ వి శ్రీధర్, ఎస్ సంజీవ, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీ ప్రసాద్, క్రాంతి, రాజ్ కుమార్, సాత్విక్, సాకేత్, చిరంజీవి, సాయి హర్షిత్, మనమిత, నవ్య తదితరులు పాల్గొన్నారు.




# వీరజవాన్ సతీష్ కు ఘన నివాళి

**వరంగల్ సిటీ, జూలై26(ప్రజాజ్యోతి):** 1999సం. జూలై 26న కార్గిల్ లో భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంతో వీరోచితంగా పోరాడి విజయం సాధించిన దాని గుర్తుగా ప్రతిసంవత్సరం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటాము. ఆకార్గిల్ యుద్ధంలో నగరంలోని ఉర్సు ప్రాంతానికి చెందిన జవాన్ మాడిశెట్టి సతీష్ వీరమరణం చెందాడు. విజయ్ దివస్ సందర్భంగా శనివారం ఉర్సు సీఆర్సీ సెంటర్ వద్ద గల వీరజవాన్ సతీష్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, కౌన్సిల్ మెంబర్ ఆకుతోట రాజు, మండల ప్రధాన కార్యదర్శి వంచనగిరి రాజ్ కుమార్, మందాటి సందీప్, బిజెపి నాయకులు మాచర్ల చిన్నారావు, రాయబారం కుమారస్వామి, కొరంపొడి ఉమేష్, బోడకుంట్ల శివకుమార్, తాటిపాముల శరత్, చెరుకు శ్రీనివాస్, రఘునాథ్, సాకేత్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మేకల గొర్ల షెడ్లు పశువుల పాక నిర్మాణం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**మహాముత్తారం,జూలై 26. ప్రజాజ్యోతి:** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మేకల షెడ్లు గొర్ల షెడ్లు పశువుల పాక నిర్మాణం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీవో కుమారస్వామి తెలిపారు. ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసి చిన్న సన్నకారు రైతులు దీనికి అర్హులని అన్నారు.వ్యక్తిగత దరఖాస్తుతో పాటు రైతు అంగీకార పత్రం ఉపాధి హామీ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఆధార్ జిరాక్స్ పశు వైద్యాధికారి ధ్రువ పత్రము గ్రామపంచాయతీ తీర్మానము చిన్న సన్నకారు రైతు ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు. వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయం గానీ మండల పరిషత్ కార్యాలయం మహాముత్తారంలో గాని సంప్రదించాలని సూచించారు.

# విద్య శాఖ మంత్రిని నియమించాలి

## గురుకులాలకు పక్క భవనాలు నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 26,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ అన్నారు. శనివారం రోజున హన్మకొండ రాంనగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్నటువంటి ఎన్నిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని , సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్సు కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు . ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ ,మంద శ్రీకాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు సొంత భవనలు లేకపోవడంతో అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలను కల్పించాలి. వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి నియమించి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ , బిరెడ్డి జస్వంత్, జిల్లా సహాయ కార్యదర్శులు అనూష, పరిమళ, బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ రేవంత్, చెన్నూరి సాయికుమార్, ఎండి ఇస్మాయిల్, సాల్మన్ రాజ్, అజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా నిర్మాణం అక్రమం అంటూ నోటీసులు

**పరకాల, జూలై 26, (ప్రజా జ్యోతి):**





అనుమతులు లేకుండా అక్రమంగా జెండా గద్దెను నిర్మించారంటూ నోటీసులు ఇచ్చిన ఘటన పరకాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పరకాల నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా లక్ష్మీపూర్ గ్రామంలో కేటీఆర్ చేతుల మీదుగా బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించేందుకు స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా బీఆర్ఎస్ జెండా గద్దెను నూతనంగా నిర్మించారు. కాగా జెండా గద్దెను అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించారనే నెపంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెబోయిన రాజుకు నోటీసులు అందించారు. దీంతో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు నివ్వెర పోయారు. స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఒత్తిడితోనే కార్యదర్శి నోటీసులు జారీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేయొద్దని బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.

# ప్రజా ఉద్యమాల నాయకుడు శరీర దాత యాదనాల ప్రభంజన్

## సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్

## కోఆర్డినేటర్ దళపతి అధ్యక్షులు కర్రేటి శంకర్రావు



**పాలకుర్తి జులై 26 / ప్రజా జ్యోతి /** ప్రజా ఉద్యమాల నాయకుడు శరీర ధాత ప్రభంజన్ యాదవ్ సంస్మరణ సభను శనివారం మండలంలోని గూడూరు గ్రామంలోని స్వగ్రామంలో కుటుంబ సభ్యుల మధ్య సదాసాయ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లాల కోఆర్డినేటర్ సిహెచ్ దళపతి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కర్రేటి శంకర్రావు యాదవ్ పాల్గొని నేత్ర శరీర అవయవ దానాలపై అవగాహన కల్పించారు. ప్రభంజన్ సతీమణి డాక్టర్ రేఖ మాట్లాడుతూ వారు నాకు భర్తగా ఒక మంచి మిత్రుడుగా వ్యవహరించేవారని, తాను ఉన్నంత కాలం ప్రజా ఉద్యమాలు కొనసాగించి, తదనంతరం శరీర దానం చేయాలని కోరిన ప్రజా హితులు నా భర్త కావడం గర్వంగా ఉందని అన్నారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను భార్య డాక్టర్ రేఖ, సోదరులు రమేష్, శ్రీనివాస్,అమ్మ కొంరమ్మ గార్లకు అందజేసి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ గూడూరు కన్వీనర్ చౌదవరపు శ్రీనివాస్, ప్రొఫెసర్ దాదబోయిన శ్రీకాంత్,బెల్లి రాజయ్య,సోముల రవీందర్,బహుజన దయాకర్,వాయిస్ ఆఫ్ తెలంగాణ జగదీశ్, నల్గొండ లింగయ్య,సోమిడి కిషన్,మండల టి.వి రషీద్, జి.వెంకటేశ్వర్లు,వెంకన్న సూర్యాపేట, డాక్టర్ రాకేశ్ పాలకుర్తి ప్రెస్ నాయకులు, బంధు మిత్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ



**వరంగల్ సిటీ, జూలై 26(ప్రజాజ్యోతి):** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం రాత్రి వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదానం వరకు నిర్వహించిన కాగడాల ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా భారతీయ సైనికులకు మద్దతుగా కాగడా ప్రదర్శన చేయడం జరిగింది. ఆనాడు పిరికిపంద పాకిస్తాన్ గుంట నక్క చర్యను భారత ఆర్మీ దీటుగా జవాబిస్తూ కార్గిల్లో విజయదుందుభి మోగించి భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని ఈరోజుకి 26 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో ఆ యొక్క భీకర యుద్ధంలో అసువులు బాసిన భారత జవాన్లకు నివాళు లర్పిస్తూ వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదానం సర్కిల్ వరకు భారీ కాగడ ప్రదర్శన చేస్తూ ప్రతి ఒక్క జవాను కు నివాళు లర్పించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, బిజెపి శ్రేణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**వరంగల్ సిటీ, జూలై 26 (ప్రజాజ్యోతి):** నగరంలోని బీరన్న కుంటకు చెందిన వరికొప్పుల రాజు (35) అనే వ్యక్తి వృత్తి రీత్యా పాత ఇనుప సామాను, ప్లాస్టిక్ వస్తువులు కొనుగోలు చేస్తుంటాడు. ఈ క్రమంలో ఉర్సు చెరువులో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు సేకరిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పి చెరువులో పడి మృతి చెందాడు. వివరాలలోకెళితే జూలై 22వ తేదీ ఉదయం ఇంటి నుంచి వెళ్ళిన రాజు రాత్రి అయిన ఇంటికి చేరుకోలేదు. ఈ క్రమంలో అప్పటి నుంచి రాజు కోసం అతని కుటుంబసభ్యులు అన్ని చోట్ల వెతుకుతున్నారు. ఈ క్రమంలో శనివారం నగరంలోని ఉర్సు గుట్ట వద్ద గల చెరువులో ఒక మగ వ్యక్తి శవం ఉందని సమాచారం రాగా వెంటనే అక్కడికి చేరుకున్న రాజు కుటుంబ సభ్యులు శవాన్ని చూసి రాజుదేనని గుర్తించారు. బాటిల్ల కోసం చెరువులోకి దిగి ఈత రాక మునిగిపోయి ఉంటాడని కుటుంబ సభ్యులు భావించారు. ఘటన స్థలానికి చేరుకున్న మిల్స్ కాలనీ పోలీసులు శవాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం కు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్ కాలనీ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న మిషన్ మోడ్స్ స్వచ్ఛంద సంస్థ



**దేవరుప్పుల జూలై 26, (ప్రజాజ్యోతి):–** దేవరుప్పుల మండలం హరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలను మిషన్ మోడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వాళ్ళు దత్తత శనివారం దత్తత తీసుకున్నారు. పాఠశాలకు అవసరమైన పెయింటింగ్స్, కంప్యూటర్ సిస్టం, మైక్ సెట్, షూస్, టై, బెల్ట్, ఐడికార్డ్స్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలం నర్మద, ఎంఈఓ గంటిపల్లి కళావతి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల ఎదుగుదలకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సంతోషకరం అన్నారు. పాఠశాలకు అవసరమైన సంపూర్ణ సహకారం అందించిన మిషన్ మోడ్స్ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ప్రతినిదులు గౌతమ్ మాట్లాడుతూ.. మా శిష్యురాలు ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేయడం వలన తను అడగగానే మా సంస్థ ప్రతినిధులను సంప్రదించి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని వారు అన్నారు. సంస్థ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

## టీబీ పేషెంట్స్ కు న్యూట్రిషన్ కిట్లు, పండ్లు పంపిణీ



దేవరుప్పుల జూలై 26, (ప్రజాజ్యోతి):హ
దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యాధికారులు టీబీ వైద్య పరీక్షలను నిర్వహించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పలు ఆరోగ్య చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మాధాపురం గ్రామ అభివృద్ధి కమిటీ తరపున టీబీ పేషెంట్స్ కు న్యూట్రిషన్ కిట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వర్రె సతీష్, చీలుకాని శ్రీను, భూక్య శ్రీను, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి తేజ, డాక్టర్ స్ఫూర్తి స్పందన, సూపర్వైజర్ దయామని, ఏఎన్ఎం పావని, కోమల, ఆశా వర్కర్లు సునీత, రోజా, ఉపేంద్ర, కళ్యాణి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగులు. విల్లు అందజేత

**గణపురం ప్రజాజ్యోతి జూలై 26:** గణపురం మండల కేంద్రానికి చెందిన రాచర్ల సరోజన ఆనందం (ఎల్ఐసి) దంపతులు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులను విల్లు ను శ్రావణ శనివారం ఆలయంలో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ స్వామివారికి వెండి గొడుగులను విల్లును అందజేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భీమారంలో ఘనంగా కార్గిల్ విజయ దివస్



హసన్ పర్తి, జూలై-26(ప్రజాజ్యోతి):
తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల కుమార్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండలం భీమారం బస్టాప్ వద్ద మంగళవారం కార్గిల్ విజయ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1999 మే నుండి జూలై 26 వరకు భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో ప్రాణాలు అర్పించిన అమర జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.ఆకుల కుమార్ మాట్లాడుతూ 1999 నుంచి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అమరుల ఆశయాలను కొనసాగిస్తున్నాం అని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్ కుమార్, టీఆర్ఎస్ 55వ డివిజన్ అధ్యక్షుడు అట్టికం రవీందర్, చింతల లక్ష్మణ్, బీజేపీ నాయకులు పప్పుల రమేష్, బండారి సుభాష్, బండారి కుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బూర శరత్, గుంజ సాయి కుమార్, యాకయ్య, ఉప్పు రమేష్, ఆకుతోట ప్రకాష్, చికెన్ సెంటర్ రమేష్, సల్ల శేఖర్, బూర నరేష్, సంఘాల అశోక్, సంఘాల రమేష్, కొండపలకల భాస్కర్, ఆకుల ధర్మతేజ, రాతిపల్లి త్రిలోక్, రాతిపల్లి త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహా రావు గారి జన్మదిన వేడుకలు

గణపురం ప్రజాజ్యోతి జులై 26:
గణపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో **భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు.** జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆస్పత్రుల్లో... (మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో ప్రభు త్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే వైద్య శాఖ ప్రస్తుతం ఉన్న విధానానికి స్వస్తిచెప్పి ఆధార్ ఆధారిత హాజరును ప్రవేశపెడుతోంది. ప్రస్తుతం జిల్లాలోని ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు అమలు చేస్తున్నారు. వైద్యులు, సిబ్బంది ఆస్పత్రికి వచ్చిన సమయంలో, అక్కడినుంచి తిరిగి వెళ్లేటప్పుడు హాజ రు వేస్తున్నారు. ఈ వి?ధానంలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఆధార్ ఆధారిత హాజరు విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం ద్వారా వైద్యులు, సిబ్బంది తమ కు నిర్దేశించి సమయాలకు అనుగుణంగా వైద్య సేవ లు అందిస్తారని ఆస్పత్రులకు వచ్చే రోగులకు వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఉండవని ఆశిస్తోంది. ఆ మేరకు తగిన చర్యలు చేపడుతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ఇతర ఏదైనా ప్రమాదకరమైన రోగాలు వ్యాప్తి చెందితే హుటాహుటిన హైదరాబాద్‌కు అంబులెన్స్‌లో తరలిస్తుంటారు. అయితే స్థానికంగా ప్రాథమిక చికిత్సకు కూడా నోచడంలేదు. భువనగిరిలోని జిల్లా ఆస్పత్రిలోనూ ప్రాథమిక చికిత్స నిర్వహించి, హైదరాబాద్ ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. జిల్లా కేంద్రంతోపాటు పల్లెల్లోనూ అత్యవసరమైన వైద్యం కరువైంది. జిల్లాలో ఎయిమ్స్, జిల్లా మెడికల్ కళాశాల అందుబాటులోకి వచ్చే వరకు ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అయితే జిల్లాయంత్రాంగం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతోంది. కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు, వైద్యాధికారులు తరుచూ ఆస్పత్రులను తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 22 పీహెచ్‌సీలకు ప్రభుత్వం ఆత్మకూరు(ఎం), బొమ్మలరామారం, బీబీనగర్, మోత్కూరు, సంస్థాన్‌నారాయణపురం, భూదాన్‌పోచంపల్లి, రాజాపేట, తుర్కపల్లి, వలిగొండ, యాదగిరిగుట్టలో పీహెచ్‌సీల్లో 24గంటల వైద్య సౌకర్యం కల్పించింది. ఈ ఆస్పత్రుల్లో సౌకర్యాలు లేకపోవడంతోపాటు వైద్యులు సకాలంలో ఉండటం లేదన్న విమర్శలు స్థానికుల నుంచి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఆస్పత్రులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వైద్య సేవలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు రాగానే అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు డీఎంహెచ్‌వో మనోహర్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ

**- గ్రామాలలో జాబ్ కార్డులు కలిగిన వారందరికీ పనులు కల్పించాలి - ఏపీడి సత్యనారాయణ**




ముత్తారం జూలై ,26 (ప్రజా జ్యోతి):
మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం కూలీలకు ఉపాధి కల్పించడం కొరకు ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏ.పీ.డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పనుల రికార్డులను శనివారం రోజున ఎం.పీ.డీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో 0 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు 07 కోట్ల 31 లక్షలతో మండలంలోని 14 గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు రెండు కోట్ల 82 లక్షలు మెటీరియల్ కు నాలుగు కోట్ల 49 లక్షలు కేటాయించగా మండలంలోని 14 గ్రామాలలో జరిగిన పనులలో సోషల్ ఆడిట్ నిర్వహించరు 13,732/- రూపాయలు లబ్దిదారులకు చెల్లించనట్లు సామాజిక తనిఖీలు తేలడంతో వారి నుండి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఏ పి డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో జాబ్ కార్డు కలిగిన వారందరికీ పనులు కల్పించాలని అర్హత కలిగిన వారికి జాబ్ కార్డులు అందించాలని ఆదేశించారు. పనులు జరిగిన వెంటనే మెజర్మెంట్ తో రికార్డులు నమోదు చేసి ఆన్లైన్ చేయాలని సూచించారు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజన్స్ ఆఫీసర్ కొమురయ్య శరత్ కుమార్ ఎంపీడీవో సురేష్ ఎపిఓ దయామని టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.